### నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

చదువుసంధ్యలెల్ల, సంస్కారభావమున్,
అనుభవమ్ము నేర్చు జనులకిలన
విజయపథమునొంద విశ్వాసమును సూపి
కదలిసాగునంట కలిసిమెలిసి

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 28 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 6-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00




# భారత జీడీపీ వృద్ధి రేటు 7.7 శాతం

- అంతర్జాతీయ సవాళ్ల మధ్య భారత్ వృద్ధి జోరు
- చివరి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి
- తయారీ, సేవల రంగాలే వృద్ధికి ప్రధాన బలం
- వ్యవసాయం, మత్స్య రంగాల నుంచి కూడా కీలక తోడ్పాటు
- రూ.323 లక్షల కోట్లకు చేరిన స్థూల దేశీయోత్పత్తి
- నామమాత్ర జీడీపీ వృద్ధి 8.9 శాతానికి పెరుగుదల
- ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల్లోనూ భారత్ సత్తా
- ఆర్థిక బలాన్ని చాటిన తాజా జీడీపీ గణాంకాలు

2 లో

**గత ఏడాదితో పోలిస్తే వేగంగా పుంజుకున్న ఆర్థిక వ్యవస్థ**




## పాలన చేతగాక పోతే రాజీనామా చేయండి

- ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక లేకుంటే ఎలా
- కేంద్రాన్ని తిడుతూ సమస్యలను దాటవేస్తారా
- సిఎం రేవంత్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్

హైదరాబాద్ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి రాజకీయాలు చేయడం తగదని అరవింద్ వ్యాఖ్యానించారు. ఇది సిఎంగా ఆయన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వరికోతలు ప్రారంభమయ్యే ముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా

-మిగతా 2 లో



## మణిపూర్‌లో మళ్లీ భగ్గుమన్న హింస

- గ్రామంపై మిలిటెంట్ల దాడి.. ముగ్గురు మృతి
- విచక్షణారహిత కాల్పులు, ఇళ్లకు నిప్పంటింపు
- ఉద్రిక్తతలతో భయాందోళనలో గ్రామస్తులు
- ఘటనాస్థలికి చేరుకున్న భద్రతా దళాలు
- దుండగుల కోసం విస్తృత గాలింపు
- కాల్పులు, అగ్నికాండతో ఉద్రిక్తంగా ప్రాంతం
- ప్రభావిత ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం
- తెల్లవారుజామున దాడితో కలకలం
- పరిస్థితిపై నిరంతర నిఘా: అధికారులు

ఇంఫాల్
మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. సాయుధ దుండగులు ఒక గ్రామంపై దాడి చేశారు. పలువురిపై కాల్పులు జరిపారు. పలు ఇళ్లకు నిప్పంటించారు. దుండగుల కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు. భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నాయి. కాంగ్‌పోక్పి జిల్లాలో న్యూ కీథెల్మాన్బి ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 4.10 గంటల సమయంలో సాయుధులైన దుండగులు లోయిబోల్ గ్రామంపై దాడి చేశారు. సాయుధ మిలిటెంట్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపడంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పలు ఇళ్లకు వారు నిప్పంటించగా అవి కాలి బూడిదయ్యాయి. ఈ సంఘటనతో ఆ గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.కాగా,

-మిగతా 2 లో

## మీ పదేళ్ల పాలన.... నా రెండున్నరేళ్ల పాలనపై

# చర్చిద్దామా

### కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిన చోట మీరు ఓట్లు అడగండి
- ఇందిరమ్మ ఇళ్లు కట్టిన దగ్గర మేం ఓట్లు అడుగుతాం
- ఎంపిగా గెలిపిస్తే పాలమూరు ఒరగబెట్టిందేమీ లేదు
- మీకు డిపాజిట్లు వస్తే.. నా పేరు మార్చుకుంటా
- నిలిచిపోయిన ప్రాజెక్టుల పునరుద్ధరణే మా లక్ష్యం
- జడ్చర్ల సభలో కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

జడ్చర్ల జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీ పదేళ్ల పాలన.. నా రెండున్నరేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. నీ పేరు కేసీఆర్ అయితే చర్చకు రా.. ఈ చర్చలో ఓడితే తాను దేనికైనా సిద్ధమని కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం జడ్చర్ల పరజాపాలన–ప్రగతి ప్రణాళిక సభ వేదికపై నుంచి నిప్పులు చెరిగారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిన చోట మీరు ఓట్లు అడగండని కేసీఆర్‌కు సీఎం రేవంత్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టిన దగ్గర మేం ఓట్లు

-మిగతా 2 లో



## ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

- కొత్త పార్టీ పెటట్టబోతున్న అన్నామలై
- ప్రజలు లక్ష్యంగా రాజకీయ పార్టీని నడిపిస్తా
- బిజెపికి భారం కాకూడదనే బయటకు వచ్చా
- ఒంటరిగా పోటీచేయాలన్న తనవాదనను పట్టించుకోని బిజెపి
- గతంలో రజనీకాంత్ సార్ తనతో కలవమని కోరారు
- మీడియా సమావేశంలో మాజీ బిజెపి నేత అన్నామలై




2 లో

## భారత్‌పై ఒత్తిడి తేవడంలో అమెరికా విఫలం:

- భారత్ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనియాడిన పుతిన్
- భారత్‌తో సంబంధాల విస్తరణకు రష్యా సిద్ధం
- ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందన్న రష్యా అధ్యక్షుడు
- ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత పెంచుతాం
- భారత్‌పై పాశ్చాత్య ఒత్తిడి బూమరాంగ్ అవుతుందని హెచ్చరిక
- మోదీపై ఒత్తిడి తెస్తే అంతర్జాతీయ సంబంధాలకే నష్టం
- భారత్-రష్యా ఆర్థిక భాగస్వామ్యానికి కొత్త ఊపు
- ప్రపంచ వేదికపై భారత్ ప్రభావం పెరుగుతోందన్న పుతిన్ వ్యాఖ్యలు



2 లో



## 'దేశంలో కొంతమంది నిరాశావాదులున్నారు..

- వారి పన్నాగాలను ప్రజలు తిప్పికొడుతున్నారు'
- సూరత్ బహిరంగ సభలో కాంగ్రెస్, రాహుల్ గాంధీలపై ప్రధాని మోదీ పరోక్ష ధ్వజం
- 'ఆత్మనిర్భర్ భారత్' సంకల్పాన్ని విమర్శించడమే కొందరికి పనిగా మారిందని ఆక్షేపణ
- హిమాచల్, హర్యానా స్థానిక ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ వైఫల్యాలకు నిదర్శనం
- అల్లకల్లోలం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే వ్యూహాలు ఎప్పటికీ సాగవు
- సూరత్‌లో రూ. 18,800 కోట్ల విలువైన ప్రగతి పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన

2 లో

## తట్టెడు మట్టి తీయలేదు

- ఆనాడు కేసులు వేసి పాలమూరుకు అడ్డం పడింది నువ్వే కాదా
- మీరెన్ని కేసులు వేసినా.. మేం 27,191 ఎకరాలు సేకరించాం
- ఈ రెండున్నరేళ్లలో మీరు ఒక్క ఎకరమైనా సేకరించారా?
- అబద్ధాలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రెండున్నరేళ్ల పాటు సమయాన్ని వృధా చేసి ,సగం పాలనా కాలం పూర్తయిన తర్వాత ఇప్పుడు కుంభకర్ణ నిద్ర లేచి ముఖ్యమంత్రి.. భూసేకరణకు ప్రతిపాదనలు అనడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసింది గుండు సున్నా అని విరుచుకుపడ్డారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అబద్దాలు, అభూతకల్పనల ప్రచారం చేస్తున్నాడంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు హరీశ్ రావు తన ఎక్స్ ఖాతాలో

-మిగతా 2 లో





## ఏఐతో టీకా అభివృద్ధి..

- పలు వైరస్‌లను అడ్డుకొనేలా తయారీ
- ప్రపంచంలోనే తొలిసారిగా యూకేలో

లండన్
యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌లోని ఒక బృందం ప్రపంచంలోనే తొలిసారిగా పూర్తిగా ఏఐను ఉపయోగించి టీకాను అభివృద్ధి చేసింది. ఈ టీకాను మనుషులపై ప్రయోగించినట్టు వెల్లడించింది. ఈ టీకాను అన్ని రకాల కరోనా వైరస్‌లు, మహమ్మారులు, జంతువులకు సోకే వైరస్‌లు, భవిష్యత్తులో మరో మహమ్మారిని సృష్టించే సామర్థ్యం ఉన్న వైరస్‌లను నిరోధించేందుకు ఉపయోగించవచ్చని ఆ బృందం తెలిపింది.అయితే ఈ వ్యాక్సిన్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని.. కానీ తాము దీన్ని పోలిన టీకాలను ఇప్పటికే అభివృద్ధి చేశామని.. అవి ఫ్లూ, ఎబోలాను నిరోధించవచ్చని వెల్లడించింది. కరోనా వైరస్‌ల నుంచి సేకరించిన జన్యు సంకేతాలను విశ్లేషించి ఈ కొత్త టీకాను తయారు చేశారు. వైరస్‌ల కుటుంబం రూపాంతరం చెందినా వాటి నుంచి రక్షణ లభించేలా సూపర్-యాంటీజెన్ లాగా రూపొందించారు.

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

- నిధులు,నియామకాలు, నీళ్లలో వైఫల్యం
- బిజెపి కోసం ప్రజలు ఆశగా చూస్తున్నారు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

మహబూబాబాద్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు జరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. అవినీతి, నిర్లక్ష్యంతో

-మిగతా 2 లో



# భారత జీడీపీ వృద్ధి రేటు 7.7 శాతం

- అంతర్జాతీయ సవాళ్ల మధ్య భారత్ వృద్ధి జోరు
- చివరి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి
- తయారీ, సేవల రంగాలే వృద్ధికి ప్రధాన బలం
- వ్యవసాయం, మత్స్య రంగాల నుంచి కూడా కీలక తోడ్పాటు
- రూ.323 లక్షల కోట్లకు చేరిన స్థూల దేశీయోత్పత్తి
- నామమాత్ర జీడీపీ వృద్ధి 8.9 శాతానికి పెరుగుదల
- ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల్లోనూ భారత్ సత్తా
- ఆర్థిక బలాన్ని చాటిన తాజా జీడీపీ గణాంకాలు




2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత దేశం 7.7 శాతం జీడీపీ వృద్ధి రేటు సాధించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం వెల్లడించింది. గత ఏడాది వృద్ధి రేటు 7.1 శాతంకాగా, ఈ ఏడాది అంతకుమించి వృద్ధి రేటు సాధించింది.ఒకపక్క అంతర్జాతీయ సంక్షోభం, యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ దేశం భారీగా జీడీపీ వృద్ధిరేటు సాధించిందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అందులోనూ గత జనవరి నుంచి మార్చి వరకు త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చేదే. ఈ ఏడాది అరుదైన ఫలితాలు సాధించడంలో తయారీ, సేవలు, వాణిజ్య రంగాలతోపాటు, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలకంగా మారాయి. 2022--23 నాటి స్థిర ధరల అంచనా ప్రకారం ఈ ఏడాది జీడీపీ 323.12 లక్షల కోట్లకు చేరుకుంది.అంతకుముందు సంవత్సరం.. అంటే 2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 299.89 లక్షల కోట్లుగా ఉంది. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే సాధారణ జీడీపీ రేటు 8.9 శాతానికి పెరిగింది. అంటే దీని విలువ గత ఏడాది 318.07 లక్షల కోట్ల నుంచి ఈ ఏడాది 346.36 లక్షల కోట్లకు చేరింది. జీడీపీ అంటే దేశంలో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి అయిన అన్ని వస్తువులు, సేవల మొత్తం విలువ.

# పాలన చేతగాక పోతే రాజీనామా చేయండి

మొదటి తరువాయి


చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలమై కేంద్రంపై నెపం మోపడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో ఎంత పంట ఉత్పత్తి అవుతుందో ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని అరవింద్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దొంగ ఇసుక, మొరం రవాణా కోసం ట్రాక్టర్లు, లారీలు అందుబాటులో ఉంటే, రైతుల ధాన్యాన్ని తరలించేందుకు మాత్రం కొరత వస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఇళ్ల ముందు కుమ్మరిస్తామనడం రైతులను అవమానించడమేనని అన్నారు. అలాగే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపైనా విమర్శలు చేసిన ఆయన, ప్రస్తుతం ఉన్న నగర సమస్యలను పరిష్కరించకుండా కొత్త నగరాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ భృతి, గ్రామీణ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి ఇప్పటివరకు కేంద్రం ముందు బలమైన వాదన వినిపించలేదని అరవింద్ విమర్శించారు. కాంగ్రెస్ నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

# మణిపూర్‌లో మళ్లీ భగ్గుమన్న హింస

మొదటి తరువాయి

ఈ సమాచారం తెలుసుకున్న భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. గ్రామంపై దాడి చేసిన సాయుధ మిలిటెంట్లను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభావిత ప్రాంతం, పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో అక్కడి పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## భారత్‌పై ఒత్తిడి తేవడంలో అమెరికా విఫలం:



సెయింట్ పీటర్స్‌బర్గ్
భారతదేశ విదేశాంగ విధానంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఇండియాతో బంధాన్ని మరింత విస్తృతం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. రష్యాతో రిలేషన్ అంశంలో భారత్‌పై అమెరికా వత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించిందని, కానీ ఆ ప్రయత్నాల్లో అమెరికా విఫలమైనట్లు పుతిన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాలను అమెరికా బలహీనపరిచే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేటి న్యూస్ ఏజెన్సీలతో పుతిన్ మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఆర్థిక వృద్ధిని ఆయన ప్రశంసించారు. భారత వ్యక్తిగత విదేశాంగ విధానాన్ని కూడా ఆయన మెచ్చుకున్నారు.భారత్‌తో ఆర్థిక సంబంధాన్ని కొనసాగించేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నట్లు పుతిన్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని, ఆ దేశంలో ప్రస్తుతం ఆర్థిక వృద్ధి ఇంప్రెసివ్‌గా ఉందని పుతిన్ అన్నారు. రాబోయే రోజుల్లో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు వంద బిలియన్ల డాలర్లకు చేరుకోనున్నట్లు ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారత్‌పై పశ్చిమ దేశాలు వత్తిడి తేవాలని ప్రయత్నిస్తే అది ఆ దేశాలకు బ్యాక్‌ఫైర్ అవుతుందని పుతిన్ అన్నారు. ఇండియాపై ప్రెజర్ పెట్టాలని అమెరికా ప్రయత్నిస్తోందని, కానీ అత్యధిక జనాభా గల భారత్‌పై కానీ, మోదీపై కానీ వత్తిడి తేస్తే, అది అంతర్జాతీయ సంబంధాలకు, ద్వైపాక్షిక బంధాలకు విఘాతం అవుతుందని పుతిన్ తెలిపారు.

# మీ పదేళ్ల పాలన....నా రెండున్నరేళ్ల పాలనపై చర్చిద్దామా

మొదటి తరువాయి

అడుగుతామన్నారు. మీకు డిపాజిట్లు వస్తే.. నా పేరు మార్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాసి పెట్టుకో కేసీఆర్.. పాలమూరులో మీ జెండా ఎగరనివ్వమని హెచ్చరించారు. పాలమూరు ప్రాజెక్టుకు డిసెంబర్‌లోగా 90 టీఎంసీలు నీటిని సాధిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. నీటి సమస్యలపై పక్క రాష్ట్రాలతో చర్చలు వద్దా? అని కేసీఆర్ తీరును ఎండగట్టారు. తాను చర్చలు చేస్తానంటే బురద జల్లుతున్నారని మండిపడ్డారు. ఏపీతో చర్చలు జరుపుతామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన ప్రాజెక్టుల పునరుద్ధరణెళి తన లక్ష్యమని సీఎం రేవంత్ ప్రకటించారు. వలసలు, ఆత్మహత్యల కష్టనష్టాలు మనకు తెలుసునన్నారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను గెలిపించారని వివరించారు. ఎంపీగా గెలిచిన కేసీఆర్ కనీసం ప్రజలను కలవడానికి కూడా రాలేదన్నారు. కష్టకాలంలో ఆదుకున్న పాలమూరును కేసీఆర్ పట్టించుకోలేదని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు కేసీఆర్ ఎన్నో హామీలు ఇచ్చారు కానీ కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పాలమూరు నుంచి పారిపోయిన కేసీఆర్ ద్రోహి అవుతారా? లేక నేనా? అని ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదంటూ కేసీఆర్‌పై మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పాదయాత్ర చేస్తామంటున్నారని సీఎం రేవంత్ వ్యంగ్యంగా అన్నారు. కాశీ వరకు పొర్లు దండాలు చేసినా మీ పాపాలను ఎవరూ మరిచిపోరని ఆ పార్టీ నేతలకు స్పష్టం చేశారు. కేసీఆర్ ఎప్పుడైనా రైతుల కష్టాల గురించి ఆరా తీశారా? అని ప్రశ్నించారు. మేక వన్నె పులిలాంటి కేసీఆర్‌ను ప్రజలు ఎప్పటికీ నమ్మరని పేర్కొన్నారు. కేసీఆర్ తర్వాత ఆయన కొడుకు, మనవడు రాజ్యాలు ఏలుతారా? అని నిలదీశారు. నాడు మిడ్జిల్ నుంచి తాను జెడ్పిటిసిగా గెలిచానని గుర్తు చేశారు. 2006లో మీరు నాటిన మొక్కే ఇప్పుడు వృక్షమై మీ ముందుందని ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. నాడు మీరు గెలిపించిన ఈ జెడ్పిటిసి ఇప్పుడు రాష్ట్రానికి సీఎం అయ్యారని వివరించారు. కేసీఆర్ కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే మనవాళ్లే ఉండాలన్నారు. ఆత్మగౌరవంతో బతకాలంటే ఇందిరమ్మ ఇల్లు ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదన్నారు. బీఆర్ఎస్ నేతలవి నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. దళితులకు 3 ఎకరాలు ఇస్తామని చెప్పి దగా చేశారన్నారు. కేజీ టు పీజీ విద్య హామీ ఎక్కడికి పోయిందని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇకపై పాలమూరు గడ్డపై బీఆర్ఎస్ గుర్తు మాయమని సీఎం రేవంత్ జోస్యంచెప్పారు. మీ పాలమూరు బిడ్డగా రెండురోజులుగా జిల్లా రైతులకోసం సాగునీరు ప్రాజెక్టులను పరిశీలించానన్నారు. వలసల కష్టాలు, ఆత్మహత్యల నష్టాలు మనకు తెలుసని అన్నారు. పాలమూరులో ఊరు లేకపోయినా, పార్లమెంటులో నోరు లేకపోయినా ఇక్కడికి రాజకీయంగా వలసవచ్చిన కేసీఆర్ ను ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. కేసీఆర్ మేకవన్నె పులి అని గుర్తించక ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణకు రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే.. పదేళ్లలో పాలమూరు జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. పాలమూరులో గెలిపిస్తే పారిపోయి గజ్వేల్ లో పోటీ చేసిన కెసిఆర్ పాలమూరు ద్రోహినా? నేను పాలమూరు ద్రోహినా అంటూ నిలదీసారు. పాలమూరు జిల్లాలో 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నాం.మీ పాలమూరు బిడ్డగా జిల్లాలో ప్రాజెక్టుల కోసం ఈ 30 నెలల్లో 8 వేల కోట్లు ఖర్చు చేశా.జైళ్లు కట్టాలని వాళ్లు అనుకుంటే స్కూళ్లు కట్టాలని మనం అనుకున్నాం.ఏం చదవాలన్నా పాలమూరు జిల్లాకు వచ్చేలా కొడంగల్ లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నాం. చదువొక్కటే మీ జీవితాల్లో వెలుగు నింపుతుంది.. పిల్లల్ని చదివించండి? చదువుకుంటేనే బతుకులు బాగుపడతాయి జిల్లాల్లో వలసలు ఆగాలన్నా, రైతులు సంతోషంగా ఉండాలన్నా పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి కావాలన్నారు. పాలమూరు ప్రజలు మట్టి తీసుడే కాదు? మట్టితో కప్పడం కూడా తెలుసన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేసిండని కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారు.15 లక్షల రేషన్ కార్డులు అందించాం.4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాం. పది వేల కోట్లు మహిళలకి ఉచిత బస్సు ప్రయాణానికిఖర్చు చేశాం ఇలా మేం చేసింది చెప్పాలంటే రాస్తే రామాయణం.. చెబితే భారతం . మీ పదేళ్ల పాలనపై, మా రెండున్నరేళ్ల పాలనపై చర్చిద్దాం.. కెసిఆర్ అసెంబ్లీకి రా అంటూ సవాల్ చేశారు. పాలమూరు జిల్లా ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు మంజూరు చేసే బాధ్యత నాదని అన్నారు. 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని, 2029 లో కాంగ్రెస్ ను మళ్లీ

# ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

- కొత్త పార్టీ పెటట్టబోతున్న అన్నామలై
- ప్రజలు లక్ష్యంగా రాజకీయ పార్టీని నడిపిస్తా
- బిజెపికి భారం కాకూడదనే బయటకు వచ్చా
- ఒంటరిగా పోటీచేయాలన్న తనవాదనను పట్టించుకోని బిజెపి
- గతంలో రజనీకాంత్ సార్ తనతో కలవమని కోరారు
- మీడియా సమావేశంలో మాజీ బిజెపి నేత అన్నామలై




చెన్నై,
తమిళనాడు రాజకీయాల్లో కొంతకాలంగా ఆసక్తి పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. ఇంతకాలం సీఎం విజయ్‌పై ఉన్న దృష్టి.. ఇప్పుడు అన్నామలై వైపు మళ్లింది. ఆయన ఇప్పటికే భాజపాను వీడగా.. తన రాజకీయ భవిష్యత్తు గురించి తాజాగా మీడియాతో మాట్లాడారు.
బిజెపికి రాజీనామా చేసిన మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. కొత్త రాజకీయ ఉద్యమం చేయబోతున్నట్లు అన్నామలై
తెలిపారు. భారతీయుడిగా, తమిళుడిగా గర్విస్తున్నానని, తన ఆలోచనలకు అనుగుణంగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు. తమిళనాడు అభివృద్ధే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. అన్నామలై శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు కోసమే బీజేపీలో చేరానన్నారు. రాజీనామా ఆమోదించిన బీజేపీ హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అన్నారు. 'తమిళనాడులో బీజేపీ ఒంటిరిగా పోటీ చేయాలని ఆశించా. 18 నెలలుగా బీజేపీతో విభేదాలు ఉన్నాయి. బీజేపీకి నేను భారంగా ఉండాలనుకోవడం లేదు. అందుకే బీజేపీకి రాజీనామా చేశా. 2025 డిసెంబర్ నెలలోనే అధిష్ఠానానికి రాజీనామా గురించి చెప్పా. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్టీలో ఉన్నా'అని అన్నారు. 'ఈ సమయంలో తమిళనాడుకు కొత్త పార్టీ అవసరమా అని అడిగితే.. కచ్చితంగా అవసరమే అని అన్నామలై అన్నారు. ఓ షాపునకు వెళ్లి టూత్‌పేస్టో.. బియ్యమో.. కందిపప్పో కొంటున్నపుడు పది షాపులు తిరుగుతాము. రేటు, నాణ్యత చెక్ చేసి కొంటాం. ఎందుకంటే అవి మన శరీరంలోకి పోయేవి. ఇప్పుడు ఎన్ని పార్టీలు ఉన్నా కూడా పార్టీ నాయకుడు ఎలాంటి వాడో ప్రజలు చూస్తారు. పక్కంటి వాళ్లను చూసినట్లే ప్రజలు మమ్మల్ని చూడబోతున్నారు. దూరం నుంచి ప్రజలకు అభివాదం చేసే రాజకీయాలకు మేము దూరం. కల్ట్ పాలిటిక్స్ నుంచి బయటకు రావాలి. రాజకీయాలను మారుస్తాం అంటున్నారు.. మళ్లీ అదే కల్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు. కామన్ మ్యాన్ పాలిటిక్స్ ముందుకు తీసుకురావాలనుకుంటున్నా. కేవలం ముఖ్యమంత్రి కారణంగా మార్పు సాధ్యం కాదు. సర్పంచ్ దగ్గరి నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ నిబద్ధత కలిగిన వాళ్లు ఉంటేనే మార్పు సాధ్యం అవుతుందని అన్నామలై అన్నారు. ఈసందర్భంగా ప్రముఖ నటుడు రజనీకాంత్ ప్రస్తావన తెచ్చారు. తనతో చేతులు కలపమని గతంలో సూపర్‌స్టార్ అడిగారన్నారు. 2024లో తాను భాజపాలో చేరడానికి ఒకరోజు ముందు రజనీకాంత్ నాకు ఫోన్ చేశారు. ఆయన నేతృత్వం వహిస్తున్న రాజకీయ ఉద్యమంలోకి రావాలని ఆహ్వానించారు. కానీ, నేను అప్పటికే భాజపా సీనియర్ నేత బీఎల్ సంతోష్‌కు మాటిచ్చా. అందుకే రజనీ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించా. నేను రాజకీయాల్లోకి రావడానికి కారణం బీఎల్ సంతోష్ ఇచ్చిన హామీనే. నా రాజకీయ ప్రవేశంపై ఉన్న ఊహాగానాలకు ముగింపు పలికేందుకు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాను. అయితే తమిళనాడు విషయంలో నా అభిప్రాయాలు.. భాజపా నాయకత్వం అభిప్రాయాలతో సరిపోలలేదు. ఈ విభేదాలను పరిష్కరించు కునేందుకు పార్టీ అగ్రనాయకత్వంతో 18 నెలలుగా ఎన్నో చర్చలు జరిపాను. ఇంక భాజపాకు భారంగా ఉండకూడదని అనుకున్నాను' అని అన్నామలై వివరించారు. ఇకపై స్వతంత్ర రాజకీయ మార్గంలో ముందుకువెళ్తానని, తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త బాటలు వేసేందుకు పోరాడతానని తెలిపారు.
గత ఏడాది డిసెంబర్‌లోనే నా రాజీనామా గురించి చెప్పాను. అయితే పార్టీ పెద్దలు నన్ను ఆపారు. ఎన్నికల బాధ్యతలు నిర్వహించమని సూచించారు. ఇప్పుడు నా రాజకీయాలు సామాన్యుడి లక్ష్యంగా ఉంటాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగా పోటీ చేస్తాను. అప్పటివరకు అందరినీ ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తాను. అలాగే అన్నామలై మక్కల్ ఇయక్కమ్ పేరిట రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. దానికి భారీ స్పందన వస్తోందని చెప్పారు. ఇదిలావుంటే అన్నామలై వెళ్లిపోవడం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని భాజపా తమిళనాడు చీఫ్ నైనార్ నాగేంద్రన్ వెల్లడించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

# 'దేశంలో కొంతమంది నిరాశావాదులున్నారు..



న్యూఢిల్లీ,
దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'ఆత్మనిర్భర్ భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పాన్ని విమర్శించడమే వీళు పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించాల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అలజడులు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. 'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకాశాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని ఇటీవల అక్కడ జరిగిన పరిణామలపై మోదీ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొందని, తొలుత కోవిడ్ సంక్షోభం, ఆ తర్వాత ఇంధన సంక్షోభం కుదిపేసిందని అన్నారు. పెట్రోల్ ధరల్లో నిలకడ లేకపోవడం, సప్లయ్ చైన్స్ కుప్పకూలడం వంటివి చోటచేసుకున్నాయని, అయితే ప్రతి సంక్షోభాన్ని 140 కోట్ల మంది ప్రజలు సమష్టిగా ఎదుర్కోవడం తనకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా సూరత్‌లో రూ.18,800 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.


# తట్టెడు మట్టి తీయలేదు

మొదటి తరువాయి

ప్రకటన విడుదల చేశారు.
ఇరిగేషన్‌పై జంతెద్దు ఫైర్ అవుతాయి
బీఆర్ ఎస్ హయాంలో, కాంగ్రెస్ హయాంలో జరిగిన కృష్ణా జలాల వినియోగంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన అవగాహన లేని మాటలాడుతున్నాడని హరీశ్ రావు ఏ విధంగా ఎద్దేవా చేశారు. "కృష్ణా నీటి వినియోగం పై అవగాహన లేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం తెలంగాణ జల హక్కులకు తీవ్ర విఘాతం. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా కనీస అవగాహన లేదా? మీ ఇద్దరికి మీ ప్రభుత్వం రాసిన అధికారిక లేఖల్లో ఏం ఉందో తెలియదా? 30 వేలని దాటింది ఇప్పుడొక ఇరిగేషన్ మీద ఫైరెందుకు? గత మే నెల 2 న తెలంగాణ ఈఎన్సీ జనరల్... కృష్ణా బోర్డుకు రాసిన లేఖ ప్రకారం, ఆంధ్రప్రదేశ్ 74.23తాతల నీటి వాటా, తెలంగాణ కేవలం 25.77లక్షల వినియోగం చేసుకుందని చెప్పింది నిజం కాదా" అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ పాలనలో 35 లక్షల వరకు కృష్ణా నీళ్లను వినియోగించుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదాహరణ సహితంగా గుర్తు చేశారు.
మీరు కేసులు వేసినా.. భూసేకరణ చేశాం
12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 1,226 గ్రామాలకు తాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి వ్యతిరేకంగా కేసులు వేయించి, ఆనాడు ప్రాజెక్టు పనుల పురోగతిని అడ్డుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డినని హరీశ్ రావు ఈ సందర్భంగా మండిపడ్డారు. "పాలమూరు ప్రాజెక్టుకు మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎంత మంది రైతులను రెచ్చగొట్టినా నాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం 27,191 ఎకరాల భూసేకరణ చేసింది నిజం. పాలమూరు ప్రాజెక్ట గాను మీరు రెండున్నరేళ్ల పాలనలో ఎన్ని ఎకరాల భూమి సేకరించాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. రెండున్నరేళ్ల సమయం వృధా చేసి, సగం పాలనా కాలం పూర్తయిన తర్వాత ఇప్పుడు కుంభకర్ణ నిద్ర లేచి, భూసేకరణకు ప్రతిపాదనలు అనడం సిగ్గుచేటు" అని ముఖ్యమట్టారు.

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి తరువాయి



పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ హామీ పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరమని వెల్లడించారు. 2014 తర్వాత దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతోందని రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతతో పాటు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించాలన్నారు. శిక్షణా తరగతుల్లో చర్చించిన 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నేతలకు రాంచందర్‌రావు సూచించారు.

## 7న పెద్దపల్లిలో హరీష్ రావు సభ



**ఎలిగేడు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామీణ--పట్టణ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు జూన్ 7న ముఖ్య అతిథిగా రానున్నారు.మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామ్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరగనుందని పేర్కొన్నారు.ఈ సమావేశం పెద్దపల్లిలోని తిరుమల గార్డెన్లో జరుగనుంది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి - కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్య నియంత్రణ మండలి చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.అదనపు కలెక్టర్ నగేష్, డిపిఆర్ఓ రామచంద్ర రాజుతో కలిసి కలెక్టర్ స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలుగా జూట్, క్లాత్ బ్యాగులు, జీవ వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి" అని పిలుపునిచ్చారు.అంతకుముందు మెదక్ కొత్త బస్ స్టాండ్ వద్ద కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయాలపై ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కుమార్ పాఠక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

- కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామాయంపేట మండలం అక్కన్నపేటలోని వన్ యోజన అటవీ పార్కులో శుక్రవారం 200 మొక్కల నాటకం జరిగింది.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఏక్ పెడ్ మా కే నామ్ ఉద్యమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ తల్లి, భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటి సంరక్షించాలి. మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం" అని పిలుపునిచ్చారు.ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్, డీఎఫ్ఓ జోజి, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, ఆర్‌డబి ఈఈ వేణు, రెడ్‌క్రాస్ అధ్యక్షులు యాదగిరిశర్మ, సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉపాధ్యాయ--విద్యార్థి సంఘాలు

## ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉపాధ్యాయ--విద్యార్థి సంఘాలు

### విద్యా పరిరక్షణ కమిటీ మహా ధర్నా




**హైదరాబాద్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కవాడిగూడ నుంచి ఇందిరా పార్క్ వరకు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ, ధర్నా విజయవంతమైంది. ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన సంఘాల ఐక్యతతో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ హోరెత్తింది.రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. కె. చక్రధరరావు మాట్లాడుతూ, "ప్రభుత్వం విద్యకు కనీసం 20% బడ్జెట్ కేటాయించాలి. కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేసి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి" అని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొ. జి. హరగోపాల్ మాట్లాడుతూ, "విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం రాజ్యాంగ విరుద్ధం. నీట్ పరీక్షల వైఫల్యం లక్షలాది విద్యార్థుల భవిష్యత్తును బుగ్గిపాలు చేసింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ధర్నాకు ప్రొ. కోదండరామ్, ప్రొ. మాడభూషి శ్రీధర్, పోటు రంగారావు, జె. చలపతి రావు, టి. హన్మాండ్లు తదితరులు సంఘీభావం తెలిపారు. ఏఐఎఫ్ఆర్టీఈ జాతీయ నాయకత్వం, టీపీటీఎఫ్, డిటీఎఫ్ నేతలు ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధన పోస్టులను భర్తీ చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.విద్యార్థి--యువజన సంఘాలు భారీగా పాల్గొని నినాదాలు చేశాయి. చివరగా ఎన్. తిరుపతి వందన సమర్పణతో సభ ముగిసింది.

# నేటి రాశి ఫలితాలు





**మేషరాశి**
చేపట్టిన పనుల్లో అవాంతరాలు కలుగుతాయి. రాబడికి మించిన ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ఒక ముఖ్యమైన వ్యవహారంలో మీ మాటతో విభేదిస్తారు. కుటుంబ సభ్యులతో ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని వివాదాలు కలుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి. అదృష్ట రంగు ఎరుపు,సంఖ్య 7

**వృషభరాశి**
నూతన ఋణయత్నాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నవి. బంధు మిత్రులతో ఆలయాలు సందర్శిస్తారు. చేపట్టిన పనుల్లో అవాంతరాలు కలుగుతాయి. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. బంధువులతో మాటపట్టింపులు కలుగుతాయి. అదృష్ట రంగు తెలుపు. సంఖ్య 8

**మిధునరాశి**
ఇంటా బయట ఆశ్చర్యకర విషయాలు తెలుస్తాయి. ప్రముఖుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న అవసరానికి ధన సహాయం లభిస్తుంది. అదృష్ట రంగు ఆకుపచ్చ,
. సంఖ్య 9

**కర్కాటకరాశి**
దాయాదులతో భూ వివాదాలు కలుగుతాయి. ఆర్థిక వ్యవహారాలలో ఒడిదుడుకులు ఉంటాయి. ప్రయాణాలలో వాహన ఇబ్బందులు ఉంటాయి. దైవ చింతన పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి. ఉద్యోగమున సహోద్యోగులతో మాట పట్టింపులు ఉంటాయి. అదృష్ట రంగు వెండి రంగు. సంఖ్య 1

**సింహరాశి**
ప్రముఖుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. చేపట్టిన పనులు విజయవంతంగా సాగుతాయి. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో నూతన ప్రోత్సాహకాలు అందుకుంటారు. విద్యార్థుల శ్రమ ఫలిస్తుంది. నిరుద్యోగుల కలలు నిజమవుతాయి. అదృష్ట రంగు బంగారు రంగు, సంఖ్య 2

**కన్యరాశి**
వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఉంటాయి. చిన్నపాటి అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. కుటుంబ సభ్యులతో మనస్పర్థలు కలుగుతాయి. చిన్ననాటి మిత్రులతో విభేదిస్తారు. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు తప్పవు. అదృష్ట రంగు ఆకుపచ్చ. సంఖ్య 3

**తులరాశి**
సంతానానికి నూతన విద్యావకాశాలు లభిస్తాయి. పాత మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. వ్యాపార, ఉద్యోగాలు మరింత ఉత్సాహాన్నిస్తాయి. నూతన వస్తు లాభాలు పొందుతారు. అదృష్ట రంగు తెలుపు సంఖ్య 4

**వృశ్చికరాశి**
నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక వివాదాలకు సంబంధించి ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో దీర్ఘకాలిక సమస్యల నుంచి గట్టెక్కుతారు. వ్యాపారాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. అదృష్ట రంగు మెరూన్.సంఖ్య 5

**ధనస్సురాశి**
దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. బంధువులతో ఒక విషయంలో మాటపట్టింపులు కలుగుతాయి. చేపట్టిన పనుల్లో కొంత జాప్యం తప్పదు. ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. దైవదర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో కొంత గందరగోళ పరిస్థితులు ఉంటాయి. అదృష్ట రంగు పసుపు సంఖ్య 6

**మకరరాశి**
ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఉంటుంది. అవసరం లేని వస్తువులపై ధన వ్యయం చేస్తారు. బంధువులతో మాటపట్టింపులు కలుగుతాయి. వృత్తి వ్యాపారాలలో ఆలోచనలు నిలకడగా ఉండవు. ఉద్యోగమున శ్రమాధిక్యత పెరుగుతుంది. ఋణదాతల నుండి ఒత్తిడి అధికమవుతుంది. అదృష్ట రంగు నీలం సంఖ్య 7

**కుంభరాశి**
ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగుపడుతుంది. చేపట్టిన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో కొంత అనుకూల వాతావరణం ఉంటుంది. చిన్ననాటి మిత్రుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఉద్యోగస్తులకు ఆశించిన స్థాన చలనాలు కలుగుతాయి.
అదృష్ట రంగు నీలం. సంఖ్య 8

**మీనరాశి**
చేపట్టిన పనులలో కార్యసిద్ధి కలుగుతుంది. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. ప్రముఖుల సహాయంతో కొన్ని సమస్యలు పరిష్కరించుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు అధిగమిస్తారు. కీలక వ్యవహారంలో సన్నిహితుల నుండి విలువైన సమాచారం సేకరిస్తారు. అదృష్ట రంగు పసుపు. సంఖ్య 9

**(రాశి ఫలాలు నిపుణుల సలహాలతో పరిగణించాలి)**

**శ్రీ కాలభైరవ ఉపవాసకులు**

**డక్క జంబులయ్య (స్వామి )**

**9491163914**



## వాహనదారులు ఆదమరిస్తే అంతే...



**మద్రిగూడ, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మద్రిగూడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారత్ పెట్రోల్ బంక్ ముందు ఏర్పడిన భయంకర గుంత వాహనదారులకు ప్రమాదకరంగా మారింది.ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ గుంత ప్రమాదాలకు నిలయమవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి తగిన మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల సరఫరా

-ఎంఈఓ కార్యాలయం పర్యవేక్షణలో పంపిణీ

**మద్రిగూడ, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 2026--27 విద్యా సంవత్సరానికి జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, మండలంలోని 29 ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభమైంది.ఎంఈఓ శారద పర్యవేక్షణలో ప్రధానోపాధ్యాయులకు పుస్తకాలు అందజేశారు. మొత్తం 10,415 పాఠ్యపుస్తకాలు అందగా, 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు కావలసిన 1,140 పుస్తకాలు ఇంకా రానున్నాయని ఆమె తెలిపారు.జిల్లా విద్యా అధికారులు త్వరలోనే మిగిలిన పుస్తకాలను సరఫరా చేసి విద్యార్థులకు అందజేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వ భూముల విలువల పెంపు - సబ్ రిజిస్ట్రార్ కిరణ్ కుమార్



**మెదక్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వ భూముల మార్కెట్ విలువలను పెంచినట్లు మెదక్ సబ్ రిజిస్ట్రార్ కిరణ్ కుమార్ తెలిపారు.గురువారం మెదక్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, పట్టణంలోని అవుసులపల్లి, పిల్లికోటల్, ఔరంగాబాద్ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను 20% నుంచి 50% వరకు పెంచినట్లు వెల్లడించారు. అయితే స్లమ్ ఏరియాల్లో పాత ధరలనే కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన నూతన విలువలు పారదర్శక సేవలు అందించడంతో పాటు భూ లావాదేవీల్లో స్పష్టతను తీసుకురావడంలో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కొనుగోలు, విక్రయాలకు ముందు సంబంధిత కార్యాలయంలో వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పర్యావరణ దినోత్సవం



**శంకర్‌పల్లి, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రాణవాయువును అందించే చెట్లను పెంచి మానవాళికి ఆరోగ్యాన్ని అందించాలని శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుల్కాపూర్ కాళికాదేవి ఆలయ ప్రాంగణంలో సేవా ఫౌండేషన్, జీఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మామిడి, జామ, నారింజ, పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ, "నీరు, గాలి లేకపోతే కోటి రూపాయలున్నా మనిషి బ్రతుకు శూన్యం. యువత పర్యావరణం పట్ల శ్రద్ధ వహించి మొక్కలు నాటాలి" అని సూచించారు.జీఎంకె ఫౌండేషన్ అధ్యక్షుడు డా. మనికంఠ మాట్లాడుతూ, "ప్రతి ఇంటికో మొక్క నాటితే సమాజంలో ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కార్తిక్, రక్తదాన దాత తిమ్మా రెడ్డి, నర్సింహా రెడ్డి, అంజయ్య గౌడ్, పూజారి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీతో కిటకిటలాడిన మానసా దేవి ఆలయం



**గన్నేరువరం, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గన్నేరువరం మండలంలోని ఖాసంపేట గ్రామంలో వెలసిన స్వయంభు మానసా దేవి ఆలయానికి శుక్రవారం వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించగా, 108 శివలింగాలకు జంట నాగులకు అభిషేకాలు చేశారు. ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ అన్నదానం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి తెలిపారు.మానసా దేవి ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

# ఏసీబీ వలలో సైదాపూర్ సర్వేయర్ కుమారస్వామి



**హుస్నాబాద్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల సర్వేయర్ కుమారస్వామి భూమి సర్వే నిర్వహించేందుకు రూ.10 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు.తన ప్రైవేట్ అసిస్టెంట్ తీగల రాజేశ్ ద్వారా లంచం స్వీకరిస్తుండగా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో కుమారస్వామితో పాటు రాజేశ్, మరో అసిస్టెంట్ వంగ విహిత్ రెడ్డిని అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు. ఏసీబీ దాడితో సైదాపూర్ మండలంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# పంట అవశేషాలు కాల్చొద్దు

### -- కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతులు పంట పొలాల్లో అవశేషాలను కాల్చరాదని జిల్లా కలెక్టర్ కె. హైమావతి విజ్ఞప్తి చేశారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందని, గాలి కాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆమె హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో 3.65 లక్షల మెట్రిక్ టన్నుల వరి, 50 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు.అవశేషాలను కంపోస్ట్‌గా మార్చడం, నేలలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించడం, పశువుల మేతగా ఉపయోగించడం, దుక్కి దున్నడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు.పంట అవశేషాలు కాల్చొద్దు, నేల సారాన్ని కాపాడండి, పర్యావరణాన్ని రక్షించండి అని కలెక్టర్ హైమావతి రైతాంగానికి పిలుపునిచ్చారు.

# అగ్నికి ఆహుతైన టేకు వనం



**పెద్దపల్లి, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రైతు కొండి కొమరయ్యకు చెందిన 3.12 ఎకరాల టేకు వనం పూర్తిగా దగ్ధమైంది.16 సంవత్సరాల క్రితం రూ.40 లక్షల పెట్టుబడితో నాటిన 2,300 టేకు మొక్కలు ఒక్కసారిగా మంటల్లో బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.1 కోటి మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. జీవితకాల శ్రమ క్షణాల్లో నాశనం కావడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.ప్రభుత్వ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని బాధితుడు కొమరయ్య విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు కూడా ప్రభుత్వ సహాయం తక్షణమే అందించాలని కోరుతున్నారు.రైతు శ్రమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని వేడుకుంటోంది.

# చందంపేటలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే

### -ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో



**దేవరకొండ జూన్ 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా చందంపేటలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'వన మహోత్సవం' కార్యక్రమం లో భాగంగా ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్, ప్లాంటేషన్ పై పబ్లిక్‌లో అవగాహన కల్పించారు. ఇన్చార్జ్ రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి , డీవైఆర్ఓ ఇజాజ్ అహ్మద్ , మరియు ఎఫ్ఎస్ఓ కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా ప్రోగ్రామ్‌లో అందరూ కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి మాట్లాడుతూ... పొల్యూషన్‌ను కంట్రోల్ చేయడానికి, ఫ్యూచర్ జనరేషన్స్‌కి స్వచ్ఛమైన గాలి అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత గా మొక్కలు నాటాలని, వాటిని కాపాడాలని పిలుపునిచ్చారు.డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఇజాజ్ అహ్మద్ మరియు ఎఫ్ఎస్ఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.అడవుల శాతాన్ని పెంచడం ద్వారానే ఎన్విరాన్మెంటల్ బ్యాలెన్స్ సాధ్యమవుతుందని, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఎప్పుడూ నేచర్ ప్రొటెక్షన్ కోసం వర్క్ చేస్తుందని చెప్పారు.ఈ వన మహోత్సవం కార్యక్రమం లో బీట్ ఆఫీసర్స్ మరియు ఫారెస్ట్ స్టాఫ్ అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేశారు.

# జాతీయ రహదారి విస్తరణపై హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నేతలు



**గంగాధర, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్--జగిత్యాల జాతీయ రహదారి ఎన్ హెచ్-563ను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని బీజేపీ నేతలు హర్షించారు.ఈ సందర్భంగా గంగాధర చౌరస్తాలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రహదారి నిర్మాణం కోసం బండి సంజయ్ చేసిన కృషి వల్లే ఈ ప్రాజెక్ట్ సాధ్యమైందని తెలిపారు. గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న కెసిఆర్, వినోద్ కుమార్ రావు ఈ పనిని చేయలేకపోయారని, ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. జగిత్యాల--కరీంనగర్ సెక్షన్ విస్తరణకు రూ.2,395 కోట్లు కేటాయించగా, మొత్తం రెండు ప్రధాన రహదారుల విస్తరణకు రూ.7,597.16 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. 58 కిలోమీటర్ల పొడవుతో రహదారి విస్తరణలో 34.96 కిలోమీటర్ల బైపాస్ రోడ్లు నిర్మించనున్నారని, దీంతో ట్రాఫిక్ సమస్యలు తొలగి ప్రయాణ సమయం 45 నిమిషాలు తగ్గుతుందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ పీఎం గతి శక్తి కింద రూపుదిద్దుకోవడం వల్ల స్థానిక వ్యాపారాలు, రైతులకు రవాణా సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.బండి సంజయ్ కృషితోనే కరీంనగర్--జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ సాకారం అవుతోందని బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు







**కరీంనగర్,పెద్దపల్లి, అమ్రాబాద్,గన్నేరువరం,జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ జ్యోతి నగర్‌లో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. తోట లక్ష్మణరావు, బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, జల సంరక్షణ, పునరుత్పాదక ఇంధన వినియోగం అవసరమని సూచించారు. హుజురాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహించి నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటారు. కరీంనగర్ 42వ డివిజన్ భగత్ నగర్‌లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాక వాటిని సంరక్షించడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల పంపిణీ చేసి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు.కరీంనగర్ డీర్ పార్క్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నాలుగు నెలల్లో విస్తృతంగా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, కాలుష్య రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని సూచించారు.అమ్రాబాద్‌లో హైటీకోస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, చిత్రలేఖన పోటీలు జరిగాయి. ప్రకృతి వనరుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణపై విద్యార్థులకు సూచనలు చేశారు. కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్, సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి మొక్కలు నాటారు. ధన్‌గర్వాడి, మంకమ్మతోటలో విద్యార్థులు చిత్రలేఖన, క్రాఫ్ట్, పర్యావరణహిత ఆహార పోటీల్లో పాల్గొన్నారు.గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటుతూ ప్రజలందరూ పర్యావరణాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అమ్మ పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవడం భావితరాల భవిష్యత్తు కోసం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ తమ తల్లి గౌరవార్థం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిల్మ్ భవన్ ఆవరణలో సభ్యులు మొక్కలు నాటారు. అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ వాతావరణ మార్పులు, పారిశ్రామికీకరణ, అటవీ నిర్మూలన, ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు అని, ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా ప్రకృతిని సంరక్షించాలి అని సూచించారు. కొత్తపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని, దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# వినోభా నగర్‌లో ఘనంగా తిరుకల్యాణం

**వినోభా నగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో తిరుకల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. వేదపండితులు తిరుకల్యాణ విశిష్టతను వివరించగా, పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమంలో 400 మందికి పైగా భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నప్రసాదాన్ని ఆస్వాదించారు. జూన్ 23 నుండి 25 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు



జరగనున్నాయని దేవస్థాన కమిటీ ప్రకటించింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, ధన రూపంలో లేదా వస్తు రూపంలో సహకరించాలని కోరారు.



# ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు






**కరీంనగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోర్ట్ చౌరస్తా, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఎస్.ఆర్. కళాశాల వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. మంచిర్యాల చౌరస్తాలో కూడా వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆకుల నరసన్న మాట్లాడుతూ మేడిపల్లి సత్యం ప్రజా సేవలో అంకితభావంతో పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ రాజకీయ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. చొప్పదండి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్నారని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు.డా. మేడిపల్లి సత్యం ప్రజల ఆశీస్సులతో మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా ప్రజాసేవలో కొనసాగాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శులుగా హేమలత,విజయలక్ష్మి ఎన్నిక




**హుస్నాబాద్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శులుగా హుస్నాబాద్‌కు చెందిన మాడిశెట్టి హేమలత, నార్ల విజయలక్ష్మి ఎన్నికయ్యారు.ఈ విజయంపై జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చొల్లేటి లత, యువజన విభాగం అధ్యక్షుడు కంభంపాటి సందీప్ హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమలత, విజయలక్ష్మి ఆర్య వైశ్యుల సంక్షేమం, సంఘం అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తూ సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత గుర్తింపు తీసుకురావాలని హుస్నాబాద్ ఆర్య వైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ బలోపేతానికై బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం



**పెద్దపల్లి, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి మెయిన్ రోడ్‌లోని తిరుమల గార్డెన్‌లో జరగనుంది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు హాజరుకానున్నారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత అంశాలపై చర్చించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు.బూత్ స్థాయి ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండలాలు, పట్టణాల కార్యవర్గ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జూన్ 7న జరిగే బీఆర్ఎస్ సమావేశం పార్టీ బలోపేతానికి కీలకమని నాయకులు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**అమ్రాబాద్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా అచ్చంపేట ఇన్‌చార్జ్ శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోకల మనోహర్ ఆధ్వర్యంలో బి.కె. ప్యాలెస్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమ పార్టీగా ఏర్పడి, రాష్ట్ర సాధన అనంతరం 10 ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణను దేశంలో ప్రథమ స్థానంలో నిలిపారని పేర్కొన్నారు. ఈసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆన్లైన్‌లో నిర్వహించాలని, పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని కేటీఆర్ ఆదేశాల మేరకు పిలుపునిచ్చారు. త్వరలోనే అచ్చంపేటకు నియోజకవర్గ ఇన్‌చార్జిని నియమించాలని రాష్ట్ర నాయకత్వానికి తెలియజేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమినోద్దీన్, హనుమంత్ రెడ్డి, గురువయ్య గౌడ్, తులసీరాం, నర్సింహ గౌడ్, పర్వతాలు ముదిరాజ్, మను పటేల్, కుత్బుద్దీన్, రమేష్ రావు, అంతటి శివతో పాటు అన్ని మండలాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు విజయవంతం



**పెద్దపల్లి, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు.తెలుగు పరీక్షకు 43 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 33 మంది హాజరై 76.74 శాతం హాజరు నమోదైంది. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగిసాయని ఆమె పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో సప్లిమెంటరీ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి.


## పూర్తిస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుండి వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో రైస్ మిల్లులు, గోదాములకు తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని రైస్ మిల్లులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 98 శాతం ధాన్యం తరలించామని, లారీలు, హమాలీల కొరత కారణంగా కొన్ని చోట్ల మిగిలిన ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో పూర్తిగా లిఫ్ట్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. లారీ యజమానులు, హమాలీలతో చర్చించి రాత్రి పూట కూడా తరలింపు కొనసాగిస్తున్నామని తెలిపారు. మక్కజొన్న కొనుగోలు కూడా పూర్తిస్థాయిలో జరిగి, అవసరమైన చోట్లకు తరలించామని చెప్పారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రైతుల ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసి గోదాముల్లో నిల్వ చేస్తామని ఎమ్మెల్యే విజయరమణరావు స్పష్టం చేశారు.

## ప్రీ-ప్రైమరీ తరగతుల కోసం తాత్కాలిక నియామకాలు



**పెద్దపల్లి,**
**జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
2026--27 విద్యా సంవత్సరానికి పెద్దపల్లి మండలంలోని 9 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్ తెలిపారు.ఈ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల గౌరవ వేతనంతో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయాలను నియమించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత ఉండాలని, ప్రారంభ బాల్య విద్య బోధనలో అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత అవసరమని చెప్పారు. ఎంపికలో అభ్యర్థులకు సంబంధిత పాఠశాల ఉన్న గ్రామం, పంచాయతీ, మండలం, జిల్లా క్రమంలో ప్రాధాన్యత కల్పించబడుతుందని వివరించారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుందని తెలిపారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు సమర్పించాలని సూచించారు.ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి పిలుపునిచ్చారు.

## మాస్కాపూర్ పాఠశాలకు ఎన్ఎంఎంఎస్‌లో రాష్ట్ర ప్రథమ స్థానం




**ఖానాపూర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)--2026 ఫలితాల్లో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మాస్కాపూర్ విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు. తాజాగా విడుదలైన తుది ఎంపిక జాబితాలో 26 మంది విద్యార్థులు ఎంపికై తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించారు. 2018 నుంచి 2026 వరకు ఎనిమిదేళ్లలో మొత్తం 145 మంది విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల విద్యా ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. ప్రతి ఏడాది ప్రత్యేక శిక్షణతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పాఠశాల ప్రత్యేకతగా మారింది. ఈ విజయానికి ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎంఎంఎస్ గైడ్ టీచర్ జాడి శ్రీనివాస్ నాయకత్వం, ఉపాధ్యాయుల సమిష్టి కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల శ్రమ కారణమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ఎంపికైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి విజయాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. మాస్కాపూర్ పాఠశాల సాధించిన ఈ ఘన విజయం గ్రామస్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వెల్దండ ఆదర్శ పాఠశాలలో హెడ్ కుక్ పోస్టు ఖాళీ

-మహిళలకు దరఖాస్తు అవకాశం

**వెల్దండ, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండలంలోని ఆదర్శ పాఠశాల వసతి గృహంలో హెడ్ కుక్ పోస్టు ఖాళీగా ఉంది.ఈ పోస్టుకు 10వ తరగతి పాసై, 18 ఏళ్లు పైబడిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారి చంద్రుడు తెలిపారు.దరఖాస్తులను జూన్ 6 నుండి 8 వరకు, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు ఆదర్శ పాఠశాల కేర్‌టేకర్‌కి సమర్పించాలని సూచించారు.


## జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

-నల్లగొండ డీఈఓకు ఐజేయూ ప్రతినిధుల వినతి



**నల్లగొండ,**
**జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు 75% ఫీజు రాయితీ కల్పించాలని టి యూ డబ్ల్యూ జె (ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావుకు వినతిపత్రం అందజేశారు.సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అధిక ఫీజులు చెల్లించలేక జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, ఇతర జిల్లాల్లో రాయితీలు ఉన్నట్లు పేర్కొన్నారు. నల్లగొండలో కూడా తక్షణమే రాయితీ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు అబ్బోజు మదనాచారి, ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మద్దతు



**ఖానాపూర్ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో ఆదివాసీలు సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాకు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమా బొజ్జు పటేల్ మద్దతు ప్రకటించారు. ధర్నా శిబిరాన్ని సందర్శించిన ఆయన ఆదివాసీలతో కలిసి కూర్చొని సమస్యలను విన్నారు. అటవీ గ్రామాల్లో రోడ్లు, వంతెనలు, ఇండ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల విషయంలో అటవీ శాఖ అనుమతుల పేరుతో ఇబ్బందులు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న వారు ఈ సమస్యలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోందని, అయితే కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో అనుమతులు కేంద్రం నుంచి రావాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపీలు, ప్రజాప్రతినిధులు ఢిల్లీలో ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఆదివాసీలు శాంతియుతంగా ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చిన ఆయన, అవసరమైతే హైదరాబాద్‌లో పీసీసీఎఫ్ కార్యాలయం వద్ద కూడా ధర్నా నిర్వహించేందుకు సిద్ధమని చెప్పారు. అటవీ శాఖ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజల అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే విధానాన్ని సహించబోమన్నారు. ధర్నా చేస్తున్న వారిని బలవంతంగా తొలగించవద్దని పోలీసులకు సూచించిన ఎమ్మెల్యే, ప్రజల సమస్యల పరిష్కారం వరకు ఆదివాసీల పక్షాన నిలబడి పోరాడతానని హామీ ఇచ్చారు. ఆదివాసీల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ధర్నాలో పాల్గొన్న వారు కోరారు.

## సూపర్ సీడ్స్ కంపెనీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్



**మనోహరాబాద్, జూన్ 5 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని సూపర్ సీడ్స్ ప్రైవేట్ కంపెనీపై గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి రూపా గౌడ్‌కి ఫిర్యాదు చేశారు. గ్రామస్థులు పేర్కొన్న వివరాల ప్రకారం, కంపెనీ నూతనంగా నిర్మించిన షెడ్‌కు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా కార్యకలాపాలు నిర్వహిస్తోందని, అలాగే పన్నులు కూడా చెల్లించడం లేదని ఆరోపించారు. అధికారులు చర్యలు తీసుకోకుండా ఊరుకోవడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నా చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యమని గ్రామ యువకులు విమర్శించారు. సమస్యలు చెప్పడం వరకైతే సరే కానీ పంచాయతీ పన్నులు కూడా ప్రజలే గుర్తు చేయాలా అని ప్రశ్నించారు. సూపర్ సీడ్స్ కంపెనీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## సుల్తానాపూర్‌కు రాష్ట్రస్థాయి పర్యావరణ అవార్డు

-వ్యర్థాల నిర్వహణలో విశిష్ట సేవలకు గుర్తింపు




రాష్ట్ర పర్యావరణ మరియు దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సుల్తానాపూర్ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య

**ఎలిగేడు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామం రాష్ట్రస్థాయి ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు--2026కు ఎంపికైంది. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, పంచాయతీ కార్యదర్శి జూపాక శివకుమార్ అవార్డును స్వీకరించారు. సర్పంచ్ బాపయ్య మాట్లాడుతూ, "వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో పంచాయతీ చేసిన విశిష్ట సేవలకుగాను ఈ అవార్డు లభించడం సంతోషకరం. గ్రామస్థుల సహకారమే ఈ విజయానికి కారణం" అని పేర్కొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, ఉపసర్పంచ్ తానిపర్తి రమేష్ రావు, వార్డు సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

- భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం
-నల్లగొండలో ఐద్వా ఆధ్వర్యంలో పర్యావరణ సదస్సు



**నల్లగొండ, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐద్వా ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన సదస్సులో పర్యావరణ పరిరక్షణపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. అడవులు భూమికి ఊపిరితిత్తులు. చెట్ల నరికివేత, కాలుష్యం, నీటి వనరుల దోపిడీ వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా ఐక్యమై పర్యావరణ దోపిడిని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, ప్రతి ఇంటికో మొక్క నాటాలి, నీటిని వృథా కాకుండా వినియోగించాలి" అని సూచించారు. పరిశుభ్రతపై శ్రద్ధ పెట్టాలని, కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సులో గ్రామాలు, పట్టణాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. ప్రకృతిని కాపాడితేనే మానవ జీవనం సురక్షితమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిటాసరోజ జిల్లా సహాయ కార్యదర్శి దామెర లక్ష్మి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముట్టడి




**బిజినేపల్లి, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో శుక్రవారం బిజినేపల్లి పోలీస్ స్టేషన్ ముట్టడి కార్యక్రమం జరిగింది. మండల అధ్యక్షుడు పానుగంటి రాంచందర్ అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ, స్థానికులపై అధికార పార్టీ ఒత్తిడి మేరకు పోలీసులు అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. శాయినపేట్ గ్రామానికి చెందిన రాముపై అన్యాయంగా కేసు పెట్టారని, గతంలో లట్టుపల్లి గ్రామానికి చెందిన గట్టుకాడి శ్రీనివాస్పై కూడా ఇలాంటి కేసులు నమోదు చేశారని తెలిపారు. అక్రమ కేసులు ఆగకపోతే జిల్లా ఎస్పీ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్య కులాల నాయకులపై కేసులు నమోదు చేయకుండా, ఎస్సీ--బీసీలపై చిన్న ఆరోపణలకే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్‌లు నాగన్న, పృథ్వీరాజ్, పార్లమెంట్ ఇంచార్జ్ సి. కళ్యాణ్, అసెంబ్లీ ఇంచార్జ్‌లు మునిస్వామి, పుట్టపాగ విష్ణు, జిల్లా ఈసీ మెంబర్ బాలు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సివిల్ కోర్టు ఆవరణలో వనమహోత్సవం

-పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత.
-సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత
- మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ దుర్గా రెడ్డి

**దేవరకొండ జూన్ 05. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దేవరకొండ సివిల్ కోర్టు ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కమ్ మండల న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ కె. అనిత , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కె.వి.ఎస్. హరీష్ బాబు , అడిషనల్ జూనియర్



సివిల్ జడ్జి శ్రీమతి పి. స్నేహ , మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ దుర్గా రెడ్డి , బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వర , న్యాయవాదులు, మున్సిపల్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని, ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేక రోజున ఒక మొక్కను నాటి దానిని పెంచాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ దుర్గా రెడ్డి మాట్లాడుతూ చెట్లు ప్రాణవాయువుకు మూలమని, వాయు కాలుష్య నియంత్రణ, భూగర్భ జలాల సంరక్షణ, వాతావరణ సమతుల్యత మరియు జీవ వైవిధ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ , ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రమావత్ సక్కు నాయక్ , మున్సిపల్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## శిశు మందిర్ సమక్షంలో సీడ్ బాల్స్ పంపిణీ



**కరీంనగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పండ్ల మొక్కలు నాటి, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టి, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఒక్క విద్యార్థి -- ఒక్క మొక్క నినాదంతో అంబేద్కర్ స్టేడియంలో సీడ్ బాల్స్ పంపిణీ చేశారు. వర్షాకాలంలో వీటిని ఖాళీ ప్రదేశాల్లో వేయడం ద్వారా పచ్చదనం పెరుగుతుందని ప్రధానాచార్యుడు మోర రణధీర్ తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశం "క్లైమేట్ యాక్షన్ -- నౌ ఫర్ క్లైమేట్" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, డీవైఎస్‌వో ఉట్కూరు శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల కమిటీ సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా భావించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ బస్టాండ్లో దోపిడీ దందా

**కరీంనగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో స్టాళ్లలో నాణ్యతలేని తినుబండారాలు విక్రయిస్తూ వాటికి రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్రాండెడ్ మినరల్ వాటర్ అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టెండర్ పొందిన నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం



**హుస్నాబాద్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించే వ్యాఖ్యలు చేశారంటూ హుస్నాబాద్ జేఏసీ నేతలు అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీజేపీతో పాటు అనుబంధ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమాలను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర నాయకుడు గడిపే మల్లేష్ ప్రజాకవి గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, తెలంగాణ సమాజం ద్రోహులను సహించదని అన్నారు. బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సీమాంధ్ర పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం నడిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలు ఇటువంటి కుట్రలను తిప్పికొడతారని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య, కోహెడ కొమురయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మండల జంపన్న, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, తొందూరి ఎల్లయ్య, జంగ విజయ, గూడ పద్మ, అక్బర్, పెట్టెం కుమారస్వామి, కొంగల రాంచంద్రరెడ్డి, రమేష్ యాదవ్, యాదగిరి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పొన్నాల వినోద్, ఎదులాపురం తిరుపతి, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, లింగచారి, ఐలయ్య, భిక్షపతి, నిర్మల, మ్యాక రమేష్, మ్యాకల సమ్మయ్య, దుర్గం రవీందర్, లింగమూర్తి, రామక్క తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అవమానాన్ని సహించబోం అని జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితం - ఎమ్మెల్యే జయసూర్య



**నందికొట్కూరు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన అల్లూరు గ్రామం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సుమారు 8 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణించారు. ఇంధనం ఆదా చేసి పొగలేని పర్యావరణాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో ప్రజల్లో చైతన్యం కలిగించడమే ఈ యాత్ర లక్ష్యమని తెలిపారు. సైకిల్ యాత్ర అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలంటే ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్ ఆదా చేయడం వంటి చిన్న మార్పులతోనే పెద్ద మార్పు సాధ్యమని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితమని ఎమ్మెల్యే జయసూర్య సందేశం ఇచ్చారు.

## నూతన సోలార్ ప్యానెల్స్ ఆఫీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నందికొట్కూరు పట్టణంలో చైతన్య స్కూల్ ఎదురుగా నూతన సోలార్ ప్యానెల్స్ ఆఫీస్‌ను ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఆఫీస్‌ను ప్రారంభించిన ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి పైకప్పు లేదా భవనంపై సోలార్ ప్యానెల్స్ అమర్చే అవకాశం లేని వారికి ఈ విధమైన ఆఫీస్‌లు ఎంతో అనుకూలమని తెలిపారు. సోలార్ వినియోగం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాక వ్యాపారాలు తమ కార్బన్ ఉద్గారాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. సోలార్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు, ఖర్చు తగ్గింపుకు దోహదం చేస్తుందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్ చిత్ర మిశ్రా


**కరీంనగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగడానికి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను ఆమె శుక్రవారం రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివిప్యాట్ గోదాంలను తనిఖీ చేసి నివేదికలు పంపుతున్నామని కలెక్టర్ తెలిపారు. గోదాంలో సిబ్బంది హాజరు తీరును పరిశీలించి, స్టోరేజీ విధానాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, సిపిఎం ప్రతినిధి నరేష్ పటేల్, ఏఐఎంఐఎం ప్రతినిధులు సయ్యద్ ఇబ్రహీం, మాజిద్ హుస్సేన్, బీజేపీ ప్రతినిధి బి. సాయికృష్ణతో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల పారదర్శకత కోసం అన్ని పార్టీలు సహకరించాలని కలెక్టర్ చిత్ర మిశ్రా పిలుపునిచ్చారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్కు ఎంపికైన గడప కార్తీక్

**కరీంనగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



కరీంనగర్ జిల్లా ధన్‌గర్వాడి పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి గడప కార్తీక్ జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం (ఎన్ఎంఎంఎస్) -- 2025లో ఎంపికయ్యాడు. ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కార్తీక్ క్రమశిక్షణ, కఠోర శ్రమ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘనత సాధ్యమైందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ అందించడం వల్ల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణిస్తున్నారని తెలిపారు. కార్తీక్ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గడప కార్తీక్ సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమైంది.

# సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ రంగాభివృద్ధికి ప్రోత్సాహం



**నంద్యాల, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. మామిడి, అరటి వంటి ఉద్యాన పంటలకు విలువ ఆధారిత ప్రాసెసింగ్ చేపడితే రైతులు, పారిశ్రామికవేత్తలకు అధిక ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి 50 యూనిట్ల లక్ష్యాన్ని నిర్దేశించామని, ఇప్పటివరకు 8 దరఖాస్తులు అందాయని వెల్లడించారు. రుణాల మంజూరులో బ్యాంకర్లు సానుకూలంగా వ్యవహరించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను ఆదేశించారు. నూనెగింజల సాగు విస్తరణకు రైతులకు సాంకేతిక, ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఎఫ్‌పీఓల ద్వారా మార్కెటింగ్, విక్రయాల విషయంలో సహకారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. యువత, మహిళలు సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు.

## 39వ డివిజన్‌లో మా కే నామ్ పే ఏక్ పేడ్ కార్యక్రమం

**కరీంనగర్, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మా కే నామ్ పే ఏక్ పేడ్ కార్యక్రమం కరీంనగర్ నగరంలోని 39వ డివిజన్‌లో నిర్వహించారు. బీజేపీ కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో 321, 322, 323 బూత్‌ల పరిధిలో ప్రజలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొనెల రమేష్ ముదిరాజ్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా బీజేపీ ఎస్ఐఆర్ సమావేశం

**గన్నేరువరం, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గన్నేరువరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బూత్ లెవెల్ ఏజెంట్ల విధులపై వివరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, మండల జనరల్ సెక్రటరీలు పుల్లెల రాము, గుమ్మడి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాంతాల శ్రీనివాసరెడ్డి, గాలిపెల్లి శంకర్, కార్యదర్శులు సిహెచ్ చంద్రయ్య, బూట్ల సంపత్, మండల కార్యవర్గ సభ్యులు గూడూరు జగన్, కర్ర అనూషా రెడ్డి, నాయకులు మచ్చ బాలరాజ్, విలాసాగరం రామచంద్రం, అటికం రామచంద్రం, పుల్లెల జగన్, మోహన్, నరసింహస్వామి, కొంకటి రవి, రంగనవేని కుమార్, మచ్చ సాయి, చుక్కల లక్ష్మయ్య, గీకురు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడిందని నాయకులు పేర్కొన్నారు.

## మంథని కోర్టులో పర్యావరణ దినోత్సవం వేడుకలు

**మంథని, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంథని కోర్టు ప్రాంగణంలో ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి వీ. భవానీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని, విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, నీటి వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ న్యాయ అధికార సంస్థ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కోర్టు ప్రాంగణాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాడి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. సుధారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.ఎల్.ఎన్. హరిబాబు, ఉపాధ్యక్షుడు కె. రగోత్తం రెడ్డి, ఏపీపీలు, ఏజీపీ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జడ్జి భవానీ పిలుపునిచ్చారు.

# నవచేతన పేరుతో అంగన్వాడీలకు శిక్షణ



**నందికొట్కూరు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బాల్యంలో చిన్నారుల భవిష్యత్తు తీర్చిదిద్దాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవచేతన పేరుతో బాల్యారంభ ప్రేరణ ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో నందికొట్కూరు పట్టణంలోని సంతగేట్ పాఠశాలలో మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ మంగావళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, పావనీ మాట్లాడుతూ తల్లి గర్భం నుండి రెండేళ్ల వరకు చిన్నారుల జీవితం అత్యంత కీలకమైన అభివృద్ధి దశ అని తెలిపారు. పిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదల సమస్యలు, అంగవైకల్యం వంటి అంశాలను స్క్రీనింగ్ ద్వారా గుర్తించి సరైన సమయంలో నివారణ చర్యలు తీసుకోవచ్చని వారు వివరించారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా మాట్లాడటం, ఆటలు ఆడించడం, సమయం కేటాయించడం ద్వారా అభివృద్ధి సాధ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అనిల్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. పిల్లలే మన సంపద కాబట్టి స్క్రీనింగ్ సమయంలో తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఈసీడీ స్క్రీనింగ్ పై మండల స్థాయి అవగాహన సదస్సు



**నందికొట్కూరు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూపాడుబంగ్లా హైస్కూల్‌లో అంగన్వాడీ టీచర్లకు ఈ-ట్రైనింగ్ మరియు ఈసీడీ స్క్రీనింగ్ పై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్లు అనురాధ, నిర్మలమ్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 0--6 సంవత్సరాల పిల్లల్లో ఉండే శారీరక, మానసిక లోపాలను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్క్రీనింగ్ విధానంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన వైద్యాధికారి డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే లోపాలను గుర్తించడం అత్యంత కీలకమని, ముందస్తు జోక్యం ద్వారా సరైన చికిత్స అందిస్తే సమస్యలను నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు క్షేత్రస్థాయిలో పిల్లల ఎదుగుదలను గమనిస్తూ కొత్త ఏఐ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జూన్ 9న రాస్తారోకోను విజయవంతం చేయాలని వామపక్షాలు పిలుపు



**నందికొట్కూరు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
:పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరల పెంపుతో ప్రజల నడ్డి విరిచిన ప్రభుత్వాలపై వామపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. ఈనెల 9న చేపట్టనున్న రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. ఉపాధి కూలీలకు సరైన వేతనం ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. సిపిఎం నాయకులు పక్కిరి సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎం. నాగేశ్వరరావు, వై. నరసింహులు, పి. వెంకటేశ్వర్లు, వి. అరులప్ప, సిఐటియు కార్యదర్శి గోపాలకృష్ణ, ఐఎఫ్టియు నాయకులు మస్జిద్ మియా, సోమన్న తదితరులు పాల్గొన్నారు. జూన్ 9న రాస్తారోకోను విజయవంతం చేయాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి.

### పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం - ఎస్పీ సునీల్ షోరాణ్

**నంద్యాల, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



పోలీస్ సిబ్బంది సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ సంక్షేమ దినోత్సవంలో ఆయన సిబ్బంది, హోంగార్డుల వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో నిమగ్నమయ్యే సిబ్బంది మానసిక ప్రశాంతత, సంక్షేమం ముఖ్యం అని, సమస్యలను తొలగించడం ద్వారా వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం అని ఎస్పీ సునీల్ షోరాణ్ స్పష్టం చేశారు.

# జైపూర్‌లో ఎబోలా కేసు..

**-ఐసోలేషన్‌లో ఉగాండా మహిళ**



**జైపూర్ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎబోలా వైరస్ లక్షణాలు ఉన్న ఉగాండా మహిళ రాజస్థాన్ చేరుకున్నది. ఆ మహిళను జైపూర్ ఆస్పత్రికి తరలించారు. విమానాశ్రయంలో ఎమర్జెన్సీ చెకింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఆమె ఎబోలా లక్షణాలతో బాధపడుతున్నట్లు తెలిసింది. దీంతో ఆరోగ్యశాఖ అధికారులు ఆమెను తక్షణమే నగరంలో ఆర్‌యూహెచ్‌ఎస్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. షార్జా నుంచి ఆమె శుక్రవారం జైపూర్ చేరుకున్నది. కఠినమైన ఐసోలేషన్‌లో ఆమెకు చికిత్సను అందిస్తున్నారు. ఆ మహిళ నుంచి శ్యాంపిళ్లను సేకరించి.. తదుపరి విశ్లేషణ కోసం పుణె ల్యాబ్‌కు పంపారు.ప్రమాదకర ఎబోలా వైరస్‌తో పోలిన లక్షణాలు కనిపించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే ఆమెలో ఎబోలా ఇంకా నిర్ధారణ కాలేదని రాజస్థాన్ వైద్య కళాశాల సూపరిండెంట్ అనిల్ గుప్తా తెలిపారు. రిపోర్టు అందిన తర్వాతే ఇన్‌ఫెక్షన్ నిర్ధారణ జరుగుతుందన్నారు. అయితే హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో గురువారం ఓ సుడాన్ వ్యక్తిని కూడా ఎబోలా అనుమానంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అంతర్జాతీయ ప్రయాణికులు నిర్వహిస్తున్న థర్మల్ స్క్రీనింగ్‌లో ఆ వ్యక్తి జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసింది. కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

# బీహార్‌లో మాజీ సీఎంలు లాలూ, రబ్రీదేవికి జెడ్ ప్లస్ భద్రత ఉపసంహరణ



**న్యూఢిల్లీ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీహార్ ప్రభుత్వం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులు, ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిలకు కల్పిస్తున్న అత్యున్నత స్థాయి జెడ్-ప్లస్ భద్రతను ఉపసంహరించుకుంది. వీఐపీ భద్రతపై జరిపిన సమీక్షల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. జనశక్తి జనతా దళ్ (జేజేడీ) అధినేత, ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్ పెద్ద కుమారుడు అయిన తేజ్ ప్రతాప్‌కు కల్పిస్తున్న వై-కేటగిరీ భద్రతను కూడా ఉపసంహరించుకున్నట్లు అధికారులు తెలిపారు.లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిలకు ఇకపై బీహార్ ప్రత్యేక సాయుధ పోలీసులు (బీఎస్‌ఏపీ) భద్రత కల్పిస్తారు. ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్‌కు కల్పించిన వై-ప్లస్ భద్రతను బీహార్ ప్రభుత్వం కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు. లాలూ యాదవ్ పెద్ద కుమార్తె, ఎంపీ మీసా భారతికి, తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీ యాదవ్‌కు ఉన్న ప్రస్తుత భద్రతా ఏర్పాట్లు కొనసాగుతాయని ఓ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# మోటార్ల చోరీపై రైతుల ఆందోళన..

**-క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లిస్తామని దొంగలకు వినతి**




**చండీగఢ్ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పొలాల్లోని మోటార్లను దొంగలు చోరీ చేయడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో మోటార్లను కాపాడుకునేందుకు క్యూఆర్ కోడ్ ద్వారా దొంగలకు డబ్బు చెల్లిస్తామని రైతులు వేడుకుంటున్నారు. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తమ పొలాల్లోని వ్యవసాయ మోటార్లు చోరీ కావడంపై పాఖీ కలాన్ గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల కిందట ఒక్క రాత్రిలోనే పొలాల నుంచి సుమారు 15 మోటార్లు చోరీ అయ్యాయి. తాజాగా మళ్లీ సుమారు 25 మోటార్లు దొంగతనానికి గురయ్యాయి.కాగా, మోటార్ల చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ఆ గ్రామ రైతులు అసాధారణ నిర్ణయం తీసుకున్నారు. తమ పొలాల్లోని మోటార్లను దొంగించవద్దని, దానికి బదులుగా క్యూఆర్ కోడ్ డిజిటల్ పేమెంట్ స్కానర్ ద్వారా డబ్బులు తీసుకోవాలని దొంగలను కోరారు. ఈ మేరకు తమ పొలాల వద్ద ఒక బ్యానర్ ఏర్పాటు చేశారు. ఈ బ్యానర్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం


ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న సర్పంచ్ కప్పల ప్రవీణ్ కార్యదర్శి అంజలి

**ఎలిగేడు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ బీపీఎల్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్యశిబిరానికి మంచి స్పందన లభించింది.ఈ శిబిరంలో దాదాపు 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్స చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి అంజలి, వార్డు సభ్యులు, లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్లు వేల్పుల రమేశ్, సదానందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ దినోత్సవం


ఎలిగేడులో మొక్కలు నాటుతున్న సర్పంచ్ కప్పల ప్రవీణ్


నర్సాపూర్ లో సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ ఎంపీడీవో భాస్కర్ రావు


రేకల్దేవ్ పల్లిలో సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఆధ్వర్యంలో

**ఎలిగేడు, జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ర్యాకల్దేవుపల్లి, ఎలిగేడు, ధూళికట్ట, రాములపల్లె, నర్సాపూర్ గ్రామాల్లో మొక్కల నాటకం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు, సర్పంచులు కప్పల ప్రవీణ్, మద్దెల రమాదేవి, మారం కొమురయ్య, సిద్ధి తిరుపతి యాదవ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్తో పాటు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


రాములపల్లి లో సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ ఎంపీడీవో భాస్కర్ రావు

# లోక్‌సభ ఎంపీగా పోటీ చేయనున్న మమత..

**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో కీలక నిర్ణయం**



**న్యూఢిల్లీ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ లోక్‌సభపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీ ఘోర ఓటమి తర్వాత ఆమె చూపు పార్లమెంట్‌వైపు పడినట్లు సమాచారం. దీంతో త్వరలోనే ఆమె లోక్‌సభకు పోటీ చేయనుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో టీఎంసీ ఘోర పరాజయం పాలై, అధికారం కోల్పోయింది. మమతా బెనర్జీయే అసెంబ్లీ సీటును గెల్చుకోలేకపోయింది.అటు పార్టీ పరాజయం, ఇటు తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన నేపథ్యంలో రాష్ట్రంలో ఉండటం కంటే ఢిల్లీయే బెటర్ అని మమతా భావిస్తోంది. అందుకే పార్లమెంట్‌వైపు చూస్తున్నారు. లోక్‌సభకు తిరిగి ఎంపీగా వెళ్లాలనుకుంటున్నారు. అయితే, ఇప్పుడేమీ ఎన్నికలు లేవు. ఉప ఎన్నికలూ లేవు. మరెలా..? దీనికి సమాధానం ప్రస్తుతం టీఎంసీ తరఫున ఎంపీగా కొనసాగుతున్న యూసుఫ్ పఠాన్. మాజీ క్రికెటర్ అయిన యూసుఫ్ పఠాన్ 2024లో జరిగిన ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని బహరాంపూర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఆయన టీఎంసీ తరఫున లోక్‌సభ ఎంపీగా గెలుపొందారు. కాంగ్రెస్ అగ్రనేత అధిర్ రంజాన్ చౌదరిని భారీ మెజారిటీతో ఓడించారు.అయితే, ఇప్పుడు ఆ స్థానం నుంచి మమత పోటీ చేయాలనుకుంటున్నారు. ఇందుకోసం ఆ సీటు నుంచి రాజీనామా చేయాలని యూసుఫ్ పఠాన్‌కు మమత సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. దీనికి ఆయన కూడా సానుకూలంగానే ఉన్నారని తెలుస్తోంది. ఇదే జరిగితే, అక్కడ జరిగే ఉప ఎన్నికలో టీఎంసీ తరఫున మమతా బెనర్జీ పోటీ చేస్తారు. మమతా బెనర్జీ గతంలో కూడా ఎంపీగా పనిచేశారు. 1974 నుంచి ఆరుసార్లు కోల్‌కతా సౌత్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు. 1984లో తొలిసారి జాధవ్‌పూర్ నుంచి కాంగ్రెస్ తరఫున ఎంపీగా గెలిచారు. అనంతరం 1989లో ఓడిపోయారు.తర్వాత కోల్‌కతా సౌత్ (ప్రస్తుతం కోల్‌కతా దక్షిణ్) నియోజకవర్గం నుంచి 1991, 1996లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలిచారు. అనంతరం ఆమె కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి, సొంత పార్టీ టీఎంసీని స్థాపించారు. 1998, 1999, 2004, 2009లో ఎంపీగా గెలిచారు. మరి యూసుఫ్ పఠాన్ రాజీనామా చేస్తే ఆ స్థానం నుంచి పోటీ చేసి గెలుస్తారా లేదా అనేది చూడాలి.

# టీనేజ్ కుమార్తెపై తండ్రి అత్యాచారం..

**భార్య ఫిర్యాదుతో అరెస్ట్**




**అహ్మదాబాద్: జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఒక వ్యక్తి తన టీనేజ్ కుమార్తెపై వరుసగా మూడు రోజుల పాటు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆ బాలికకు గర్భనిరోధక మాత్రలు ఇచ్చాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడు. చివరకు భార్యకు తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుజరాత్‌లోని నవసారి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక వ్యక్తి తన 14 ఏళ్ల కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. మే 9, 10, 11 తేదీలలో వరుసగా మూడు రోజుల పాటు అత్యాచారం చేశాడు. ఆ తర్వాత ఆ బాలికకు గర్భనిరోధక మాత్రలు ఇచ్చాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని కుమార్తెను బెదిరించాడు.కాగా, భయపడిన ఆ బాలిక తొలుత ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. చివరకు మే 30న తండ్రి చేసిన దారుణం గురించి తన తల్లికి ఆమె చెప్పింది. దీంతో ఆ వ్యక్తి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కుమార్తెపై అత్యాచారానికి పాల్పడిన తన భర్తకు ఉరిశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేసింది.మరోవైపు ఈ ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. పోక్సోతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పారిపోయేందుకు ప్రయత్నించిన ఆ వ్యక్తి ఆచూకీని గుర్తించి అరెస్ట్ చేశారు. కోర్టులో ప్రవేశపెట్టిన తర్వాత రిమాండ్ నిమిత్తం అతడ్ని జైలుకు తరలించినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# బొలివియా మాజీ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసేందుకు అమెరికా ప్రయత్నం



**సూక్రే జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బొలివియా ప్రభుత్వ మద్దతుతో అమెరికా తనను అక్రమంగా కిడ్నాప్ చేసేందుకు కుట్ర పన్నుతుందోని ఆ దేశ మాజీ అధ్యక్షుడు ఎవో మోరల్స్ వ్యాఖ్యానించారు. ఈ కుట్రను ఆయన గురువారం తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే తన కిడ్నాప్ తేదీ కూడా ఖరారైనట్లు ఆయన వెల్లడించారు. కేబినెట్ సమావేశాల్లో రక్షణ మంత్రి తన కిడ్నాప్ తేది జూన్ 13న నిర్ణయించినట్లు తెలిసిందని మోరల్స్ అన్నారు. అలాగే మోరల్స్‌ని కిడ్నాప్ చేసి.. విరు విరు విమానాశయం నుండి బ్యూనస్ ఎయిర్స్ లేదా లిమాకు.. ఆతర్వాత వాషింగ్టన్‌కు తరలించే బదిలీ మార్గాలను ఉన్నత స్థాయి, పౌర, సైనిక అధికారులు రూపొందిస్తున్నారని మోరల్స్ ఆరోపించారు. కాగా, సామాజిక సంస్థలు, దేశీయ రైతు సంఘాలు మోరల్స్‌ని కిడ్నాప్‌ని తీవ్రంగా ఖండించాయి. ఈ సంస్థలు కిడ్నాప్‌కు సంబంధించి కోచాబంబా ఉష్ణమండల ప్రాంతంలోని నిఘా కార్యకలాపాల గురించి సాంకేతిక వివరాలను అందించాయి. డెల్టా ఎన్ ప్లాన్ కింద అమలు చేసే ఈ కిడ్నాప్ ప్రణాళికను కల్నల్ ఎడ్సన్ రోజాస్, మేజర్ అయాలా సమన్వయం చేస్తున్నారని, దీనికి యు.ఎస్ ఏజెన్సీల నుండి రాజకీయ మద్దతు లభిస్తోందని ప్రముఖ ప్రతినిధులు తెలిపారు. బొలివియా సహజ వనరుల్ని దోచుకోవడానికి, ఈ దేశంలో అత్యధికంగా లభించే లిథియంను అమెరికాకు అప్పగించడానికే బొలివియా రోడ్రిగో పాజ్ ప్రభుత్వం ఈ చర్యలకు సహకరిస్తుందని కార్మిక రైతు నాయకత్వం తీవ్ర విమర్శలు చేసింది.

# శ్రీలంక జావెలిన్ త్రోయర్ రమేశ్ పథిరగే స్టన్నింగ్ షో



**రోమ్ జూన్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీలంక అథ్లెట్, జావెలిన్ త్రోయర్ రుమేశ్ పథిరగే స్టన్నింగ్ రికార్డు క్రియేట్ చేశాడు. రోమ్‌లో జరిగిన వాండా డైమండ్ లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను జావెలిన్‌ను 92.62 మీట్ల దూరం విసిరాడు. అయితే ఆసియా త్రోయర్లలో ఇప్పుడు రమేశ్ రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్, భారత త్రోయర్ నీరజ్ చోప్రా మధ్యలో లంక అథ్లెట్ చేరాడు. 2024 ఒలింపిక్ ఫైనల్ తర్వాత పథిరగే తొలిసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చాడు. రెండు సార్లు వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన ఆండర్సన్ పీటర్స్ డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను కేవలం 83.91 మీటర్ల దూరం మాత్రమే విసిరాడు. ఇక ప్రపంచ పోటీల్లో కాంస్య పతకం గెలిచిన కుర్టిస్ థాంప్సన్ ఈసారి జావెలిన్‌ను 83.89 మీటర్ల దూరం విసిరి మూడవ స్థానంలో నిలిచాడు.శ్రీలంక క్రీడాకారుడు తన తొలి ప్రయత్నంలో జావెలిన్‌ను 84.49 మీటర్ల దూరం విసిరాడు. ఇక తన రెండో ప్రయత్నంలో జావెలిన్ ను 90 మీటర్లు దాటించాడు. ఈ క్రమంలో అతను జావెలిన్‌ను 90 మీటర్ల దూరం విసిరిన ఆసియా వ్యక్తిగా రికార్డు క్రియేట్ చేశాడు. గతంలో వాడా డైమండ్ లీగ్‌లో 20 ఏళ్ల క్రితం ఆండ్రియాస్ థార్కిడ్ సన్ నమోదు చేసిన 90.34 మీటర్ల రికార్డును రుమేశ్ దాటేశాడు.అయితే ఆ రికార్డును బ్రేక్ చేస్తూ లంక అథ్లెట్ తన జావెలిన్‌ను 92.62 మీటర్ల దూరం విసిరాడు.తాజా ఫీట్‌తో లంక అథ్లెట్ తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. జావెలిన్‌ను 90 మీటర్ల మార్క్ దాటించిన నాలుగవ ఆసియా క్రీడాకారుడిగా నిలిచాడు. గతంలో చైనీస్ తైపియి అథ్లెట్ చెంగ్ చావో సున్(91.36), నీరజ్ చోప్రా(90.23), ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ ఉన్నారు.